19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 04 మార్చి 2025



### ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా

## బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 03 :** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు పూర్తయింది. బిజెపి అభ్యర్థి మల్కా కొమరయ్య ఘనవిజయం సాధించారు.మొత్తం పోల్ అయిన ఓట్లు 25041చెల్లుబాటు అయిన ఓట్లు 24144,చెల్లని ఓట్లు 897,గెలుపు కోటా ఓట్లు 12073 గా నిర్ధారణ...బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య - 12959 వంగ మహేందర్ రెడ్డి - 7182, అశోక్ కుమార్ - 2621, కూర రఘోత్తం రెడ్డి - 428,గెలుపు కోటాను బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య చేరుకున్నారు. బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య గెలిచినట్లుగా ఎన్నికల కమిషన్ ఆమోదం రావాల్సి ఉంది.

### జిల్లాలో ఇంటర్ పరీక్షలను

## పకడ్బందీగా నిర్వహించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 3 :** జిల్లాలో ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 28, పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్ గాని స్మార్ట్ వాచ్లు అనుమతి లేదన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రాలో సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఫ్యాన్స్, లైటింగ్ వంటి ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంత వాతావరణంలో

## రంజాన్ వేడుకలు జరుపుకోవాలి

◆జగిత్యాల డిఎస్పీ రఘు చందర్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 3 :** ప్రశాంత వాతావరణంలో రంజాన్ వేడుకలు జరుపుకోవాలని జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తో కలిసి జగిత్యాల ముస్లిం నాయకులు, మసీదుల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం అయిందని, జగిత్యాల జిల్లా కేంద్రంలో అనేక ఏళ్లుగా భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా అన్ని మతాల, కులాల వారు కలిసి మెలిసి ఉంటున్నారన్నారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాసదీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు చేసుకోవడం ఆనాయితీగా వస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకోని రావాలని సూచించారు. రంజాన్ మాసాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, వివిధ మసీదుల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజలకు అందుబాటులో ఉంటూ

## మెరుగైన సేవలు అందించాలి

◆జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 3 :** ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ లో చేస్తున్న పరీక్షల గురించి, రిజిస్టర్స్ రికార్డులు పరిశీలించారు, ప్రజలకు అవసరమైన అన్ని రకాల పరీక్షలను చేయాలని సూచించారు. ఫార్మసీ రూమ్ ని పరిశీలించి స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అన్ని రకాల మందులు ఉన్నాయో లేవో అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులను అందుబాటు లో ఉంచుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, సిబ్బంది అందరూ అలర్ట్ గా ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎండ దెబ్బ మరియు వడదెబ్బల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని,

2లో

### మెడికల్ కాలేజి పనులు

## త్వరితగతిన పూర్తి చేయాలి

◆రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 3 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిర్మిస్తున్న మెడికల్ కాలేజి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సోమవారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కోరారు. హైదరాబాద్లో సోమవారం తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన మెడికల్ కాలేజీల పనులు పురోగతిపై సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల ఆస్పత్రిలో 650 పడకలకు గాను 350 పడకల ఆస్పత్రిగా ఉందని, మిగిలిన 320 పడకల ఆస్పత్రి పనుల కోసం గత నవంబర్లో జివో జారీ అయిందని, ఆ పనులను పూర్తి చేయడానికి టెండర్లు పిలువాలని కోరారు. జిల్లా కేంద్రంలో నిర్మాణ పనులను పూర్తయిన మెడికల్ కాలేజి పనులకు బిల్లుల

2లో

## కళాశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 03 :** వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన తాండ్ర శ్రీహస్ జ్ఞాపకార్థం వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు 80 మందికి అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు అందజేశారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న, మాజీ ఎంపీటీసీ తాండ్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**ఎండలో ఎక్కువగా ప్రయాణించకూడదని, నీరు ఎక్కువగా తాగాలని మొదలైన జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. అనంతరం తిప్పాయపల్లి, నమిలికొండలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి రిజిస్టర్స్ రికార్డులు పరిశీలించారు. సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమేజెస్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వరి డాక్టర్ నరేష్, డిపిఓ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి. రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**చెల్లింపు విషయంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వెంటనే బిల్లులు చెల్లించడం ద్వారా మెడికల్ కాలేజి విద్యార్థులకు వసతి గృహం, హస్టల్, తరగతి పనుల నిర్మాణం పూర్తి కావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయమై మంత్రి దామోదర రాజనర్సింహా స్పందించి బిల్లులు త్వరగా చెల్లించేలా చూడాలని అధికారులను ఆదేశించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, టిజిఎంఐడిసి ఎండి, ఆర్అండ్బి సిఈ,వైద్యారోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు

**-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**
**-రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి**
**-యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) మార్చి 03 :** యాసంగి పంటలో చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్య వేక్షణ చేయాలని అన్నారు.యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు.రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు.ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు.సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, డి ఎం శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి,ఎస్పీ ఎన్పీడీసీఎల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా సాగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కౌంటింగ్

**-మొదటి ప్రాధాన్యత ఓట్లలో ముందున్న పిఆర్టియు టీఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి**
**-విజయం సాధించాలంటే కావాల్సిన మొత్తం ఓట్లు11821**



**చురకలు విలేఖరి నల్లగొండ మార్చి 03 :** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సోమవారం ఉదయం నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ల గల వేర్ హౌసింగ్ గోదాంలో ప్రారంభమైంది. ఉదయం ఏడు గంటలకి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లో నుండి బ్యాలెట్ పేపర్లను బయటకు తీశారు. ఎన్నికల పరిశీలకులు,పర్యావరణ అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, జిల్లా ఎన్నికల అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ను ఓపెన్ చేశారు.

**-ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో ముందున్న పింగళి శ్రీపాల్ రెడ్డి**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు లో పి ఆర్ టి యు టి ఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ముందంజలో ఉన్నారు.మొదటి లెక్కింపు పూర్తి అయింది. మొత్తం 24 135 ఓట్లు పోల్గాగా అందులో 494 ఓట్లు చెల్లని ఓట్లు ఉన్నాయి.మిగిలిన 23,641 ఓట్లలో పింగళి శ్రీపాల్ రెడ్డికి మొదటి ఓటు రుపంలో 6035 ఓట్లు వచ్చాయి. రెండవ స్థానంలో యుటిఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డి 4 821 ఓట్లు సాధించారు. అదేవిధంగా గాల్ రెడ్డి హర్షవర్ధన్రెడ్డి కి4437 ఓట్లు వచ్చాయి. పూల రవీం దర్ కు 3115 ఓట్లు,పులి సర్వోత్తమ్ రెడ్డికు 2289 ఓట్లు, సుందర్ రాజ్ కు 2040 ఓట్లు వచ్చాయి.ఎన్నికల్లో విజ యం సాధించాలంటే మొత్తం 11821 ఓట్లు రావాల్సి ఉంది.మొదటి ప్రాధాన్య త ఓట్ల లెక్కింపు పూర్తిగా అవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపడుతున్నారు. అధికారులు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో శ్రీపాల్ రెడ్డికి 6035, అలుగువిల్లి నర్సిరెడ్డికి 4821 ఓట్లు,హర్షవర్ధన్ రెడ్డికి 4483 ఓట్లు, పూల రవీందర్ కు 3617 ఓట్లు, పులి సర్వోత్తమ్ రెడ్డికి 2645 ఓట్లు, సుందర్ రాజ్ కు 2075 ఓట్లు వచ్చాయి.

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీపాల్ రెడ్డి ఘనవిజయం

**-రెండో ప్రాధాన్యత ఓటు ద్వారా శ్రీపాల్ రెడ్డి గెలుపు**
**-సంబరాలు చేసుకున్న పీఆర్టీయూ నాయకులు**
**-ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి పింగళి శ్రీపాల్ రెడ్డి**



**చురకలు విలేఖరి నల్లగొండ మార్చి 03 :** నల్లగొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండో ప్రాధాన్యత ఓట్లతో పిఆర్టియుకు చెందిన శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. గెలుపుకు అవసరమైన 118 00 ఓట్లను ఆయన రెండో ప్రాధాన్యతలో సాధించారు మొదటి ప్రాధాన్యతలో ఆయనకు 6035. యుటిఎఫ్ ఆధ్వర్యంలో 4820 హర్షవర్ధన్ రెడ్డికి 4437 పూల రవీందర్ కు 3115 పులి సర్వోత్తమ్ రెడ్డికి 2289 ఓట్లు రాగా ఎవరికి మొదటి ప్రాధాన్యతలో పూర్తి మెజార్టీ రాకపోవడంతో రెండో ప్రాధాన్యతను లెక్కించారు రెండో ప్రాధాన్యతలో పోరా పూరిగా సాగిన పోరులో శ్రీపాల్ రెడ్డి మ్యాజిక్ ఫిగర్లు దాటి విజయం సాధించారు కాగా ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభంగా మొత్తం 19 మంది అభ్యర్థుల గాను ఒక్కొక్కరిని రాములవారిగా ఎలిమినేట్ చేస్తూ ల ఆఖరికి శ్రీపాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నర్సిరెడ్డిలు మిగలగా ఇందులో రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించగా శ్రీపాల్ రెడ్డి విజయ సాధించారు కాగా శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల పి ఆర్ కె శ్రేణులు వర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు

# సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 3 :** జ్ఞానోదయ డిగ్రీ కాలేజ్,సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. కొత్త నెంబర్ల నుండి వచ్చే కాల్స్, లింక్స్ ఏపీకె మెసేజ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెట్పల్లి డిఎస్పి రాములు, సిఐ నిరంజన్ రెడ్డి తెలియజేశారు. పోలీస్ యూనిఫామ్ తో ఎవరైనా వీడియో కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ అంటే స్పందించకండి.సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధం, సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయండి.సామాజిక మాధ్యమాల్లో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తీయని మాటల వలలో పడి వ్యక్తిగత విషయాలు, ఫోటోలు ఇవ్వవద్దని, సోషల్ మీడియా అకౌంట్స్ కు తప్పనిసరిగా లాక్ పెట్టుకోవాలని, ఎవరైనా వేధిస్తే వెంటనే పోలీసు వారిని సంప్రదించాలి.మొబైల్ ఫోన్ కి ఆఫర్లు, డిస్కౌంట్లు పేరుతో వచ్చే లింక్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్, మెసేజ్ లకు, కొత్త నెంబర్ ల నుండి వచ్చే ఫైల్స్ డౌన్లోడ్ చేస్తే మీ మొబైల్ హ్యాక్ అయ్యే అవకాశం ఉన్నందున వాటిని నమ్మవద్దు. సైబర్ నేరగాళ్ళు మిమ్మల్ని ట్రాప్ చేయడానికి రకరకాలుగా బయటకు వస్తున్నారని, వాటి కట్టడికి అప్రమత్తత మరియు అవగాహన ఆయుధమని మెట్ పల్లి డిఎస్పి రాములు, సిఐ నిరంజన్ రెడ్డి గారు తెలియజేశారు.

**సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు...**

లోన్ యాప్ లకు దూరంగా ఉండాలి.కస్టమర్ కేర్ నెంబర్లను గూగుల్ లో అస్సలు వెతుకవద్దు.ఫేస్బుక్, వాట్సప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కి దూరంగా ఉండాలి.లాటరీ ఆఫర్ లంటూ వచ్చే మెసేజ్లను నమ్మవద్దు.ఈ రిటర్న్ కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు.పాస్ వర్డ్, ఓటిపి, పిన్ లాంటి వివరాలను ఎవరికి షేర్ చేయవద్దు. పోలీస్ అధికారి పేరుతో మీ ఆధార్ గురించి అడిగితే చెప్పకూడదు. మీకు ఎవరైనా కాల్ చేసి, వారు పొరపాటున మీ యూపీఐ ఐడి కి డబ్బు పంపామని మరియు వారు తమ డబ్బును తిరిగి ఇవ్వాలని కోరితే స్పందించవద్దు. ఇది కూడా ఒక స్కాం/మోసం సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి ఫోన్ చేయాలి.తరువాత ఇట్టి అవగాహన సదస్సులో జిల్లా సైబర్ క్రైమ్ డిపార్టుమెంటు నుండి వచ్చిన సైబర్ క్రైమ్ ఆర్ ఎస్ ఐ కృష్ణ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు.అపరిచితులు పంపే మెసేజ్లకు రిప్లై ఇవ్వదన్నారు. బ్యాంకు లావాదేవీలు, పిన్, ఓటిపి తదితర ఏ నెంబర్లను వేరే వారికి తెలియపరచవద్దన్నారు. బ్యాంకులు గానీ, పని చేసే కార్యాలయాలు గాని ఫోన్లో ఎలాంటి సమాచారం అడగవని, అవసరమైతే నేరుగా కలవమని చెబుతారని పేర్కొన్నారు. ఫోన్లలో ఏ కొంత సమాచారం ఇచ్చిన అకౌంట్ లోని డబ్బు, మన వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తారన్నారు. కాబట్టి విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ, తమ కుటుంబీకులు, బంధువులు మరియు తెలిసిన వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, అధ్యాపకులు మరియు 300 మంది వరకు విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 3 :** ప్రతి ఒక్కరు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి డా. అర్చన అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ రాసున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగి వడదెబ్బలు తగిలే అవకాశాలు ఉంటాయని, ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా" తిరిగితే శరీరం అదుపు తప్పి శరీర ఉష్ణోగ్రతలు పెరిగి అస్వస్థతకు గురై ప్రమాదం ఉందన్నారు. వడదెబ్బ లక్షణాలు ఈ విధంగా ఉంటాయని, శరీరంలో నీటి శాతం లోపిస్తుందని, శరీరం అదుపు తప్పి నీరసంగా అన్పించడం. కొందరికి కాళ్లు లాగడం, తలనొప్పి ఉండడం, శరీర ఉష్ణోగ్రతలు పెరిగి జ్వరం రావడం జరుగుతుందన్నారు. వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు కలుగుతాయని, దాహం ఎక్కువగా ఉండటం, తల తిరగడం, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కన్పిస్తాయని, ఈ పరిస్థితి తట్టుకోలేకపోతే మరణాలు సంభవిస్తాయని తెలిపారు. వడదెబ్బకు గురైనప్పుడు శరీరాన్ని చల్లబర్చే ప్రయత్నం చేయాలని, వడదెబ్బ తగిలిన వ్యక్తి పై చల్లని నీళ్లు చల్లడం, తగిన గాలి తగిలే విధంగా చూడాలని, దుస్తులను వదులు చేసి ఒళ్లంతా తడిగుడ్డతో తుడవాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తి మళ్లీ ఎండలోకి వెళ్లకుండా తగిన విశ్రాంతి తీసుకోవాల ని, వెంటనే ఆస్పత్రికి వెళ్లి వైద్యుల సలహాలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలోకి వెళ్లటప్పుడు గొడుగు కాని, తలపై టోపి కాని, రుమాలుతో కాని తలను కప్పుకోవాలని, ప్రతి రోజు 5-6 లీటర్ల మంచినీటి త్రాగాలని సూచించారు. ఆహారం సమయానికి తీసుకోవాలని, ఉప్పు కలిపిన ద్రావణాలు, కొబ్బరిబొండాలు, మజ్జిగ వంటి ద్రావణాలు సేవించాలని సూచించారు. అవసరం ఉంటే తప్ప ఎండలో బయట తిరగకూడదని, ఎండపూట బయటకు వెళితే కూలింగ్ అద్దాలు ధరించాలని, నీళ్ల బాటిల్, ఓఆర్ఎస్ వెంట తప్పకుండా తీసుకెళ్లాలని సూచించారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 3 :** దేశ వ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ - ఉమెన్స్ ప్రాస్పరిటి (ఆర్థిక అక్షరాస్యత మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్, శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాదించాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటిఎం కార్డు, పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని అన్నారు. బ్యాంకు ఖాతా పొదుపు ఆవశ్యకత, సైబర్ నేరాలు, పీఎం ఎస్ బి వై,పీఎం జేజే బి వై,ఏపివై ల గురించి అవగాహన కల్పించారు.శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన కార్యక్రమం చాలా గొప్పదని, డబ్బును పొదుపు చేయడంలో మహిళలు ముందుంటారని, ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చెయ్యాలని, ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆర్బీఐ వారిని, సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక పరిపాలన శాఖ

**-పురపాలక సంఘ కార్యాలయం. మెట్టుపల్లి , జగిత్యాల జిల్లా**



**చురకలు ప్రతినిధి, మెట్పల్లి, మార్చి 3 :** పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా పురపాలక సంఘం, మెట్టుపల్లి పరిధిలో 2020 సంవత్సరంలో Rs. 1000/- రూపాయలు చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిష్టర్ చేసుకున్న ప్లాట్లు యజమానులకు అనుమతి లేఆవుట్లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం 2025 సం. మార్చి 31 వరకు సదవకాశాన్ని కల్పించినది. కావున అనుమతి లేని లే అవుట్లలో 10% శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి మిగతా కానీ, వాటిని కూడా సబ్ రిజిష్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎస్ఆర్ఎస్ రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, మార్చి 31వ తేది లోపల ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి 25% శాతం రాయితీ కూడా ప్రకటించింది. కావున ఈ అవకాశం ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయుచున్నాము.

కమీషనర్ పురపాలకసంఘం, మెట్ పల్లి

## విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 3 :** వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పిడిసిఎల్ ఎస్ఈ సాలియా నాయక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి వాటిని సకాలంలో పరిష్కరించేందుకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని సర్కిల్, డివిజన్, సెక్షన్ కార్యాలయాల్లో నిర్వహించామన్నారు. ఇప్పటి వరకు విద్యుత్ ప్రజావాణికి 582 ఫిర్యాదులు రాగా 523 ఫిర్యాదులను పరిష్కారించామన్నారు. విద్యుత్ ప్రజావాణిలో విద్యుత్ బిల్లుల సమస్యలు. మీటర్ల సమస్యలు, విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, క్యాటగిరి మార్పు, పేరు మార్పు, ప్రమాదకరంగా ఉన్న స్తంభాల తొలగింపు వంటి సమస్యలపై ఆర్జీలు స్వీకరించామన్నారు. వినియోగదారులకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కార వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందన్నారు.

## మల్లికార్జున ఆలయంలో అన్నప్రసాద వితరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీమల్లికార్జునస్వామిఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం లో భక్తులకు కొత్తపేటకు చెందిన జీరెడ్డి అనూషా,మహేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నప్ర సాద కార్యక్రమంనిర్వహించారు. దీనికి ఆలయ కార్యనిర్వాహకు లు మహేందర్ రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కరాటే పోటీల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 3 :** కరీంనగర్ పట్టణంలోని రంగవేణి గార్డెన్స్లో ఆదివారం నిర్వహించిన మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు మెమోరియల్ తెలంగాణ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ పోటీల్లో కోరుట్ల కరాటే విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కటా, కుమ్మిటే విభాగంలో షణ్ముఖతేజ బంగారు పతకం, హరిణి బంగారు.కాంస్య పతకం,మహా శ్రీ బంగారు,వెండి పతకం, నిషాంత్ బంగారు,కాంస్య పతకం, జ్యోత్స్న వెండి, కాంస్య పతకం, జునేరా కాంస్య పతకాలు, విశ్వనాథ్ కాంస్యపతకాలు,సాహెబ్ కాంస్యపతకం, రూక్షా కాంస్యపతకాలు సాధించారు.వీరిని కోచ్ అల్లె రమేష్ అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.

# ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 3 :** ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించి కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంచి పేరు తేవాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు, వకీలు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులను కోరారు. సోమ వారం శ్రీ కాసుగంటి నారాయణరావు బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ డా. దాసరి నాగభూషణం ఆధ్వర్యంలో పరీక్షలపై అవగాహన కార్యక్రమంలో కాసుగంటి లక్ష్మణ్ కుమార్ తో పాటు శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ అశోక్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆడెపు శ్రీనివాస్, అధ్యాపక బృందం సాయి మధుకర్, లెఫ్టినెంట్ రాజు, గోవర్ధన్ తో పాటుగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు, జర్నలిస్ట్ సిరిసిల్ల శ్రీనివాస్ లు హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రానున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్ మరియు ఆర్ట్స్ విద్యార్థులకు కాసుగంటి కుటుంబం తరఫున, జస్టిస్ పుల్లా కార్తీక్ ప్రకటించిన మేరకు విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందిస్తామని కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు.

# ప్రభుత్వ అసమర్థపాలనతో ఎండుతున్న పంటలు

**-మాజీ మంత్రి కొప్పుల ఆరోపణ**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి, 03 :** రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పాలన కారణంగానే ధర్మపురినియోజక వర్గంలో రైతుల వరి పంటలు సాగు నీరులేక ఎండిపోతున్నా యని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పులఈశ్వర్ ఆరో పించారు.ధర్మారం మండలం నంది మేడారంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయినందున సోమవారం ధర్మారం,ఎండపల్లి, వెల్గటూర్ మండలాలల్లో కాల్వ చివరి గ్రామాలరైతులు,నాయకు లతోకలిసి ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూర్ మండలం లోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేశామని,ఆ నిధులతో నంది రిజర్వా యర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల మేర లింకు కాలువ పనులు ప్రారం భించగా దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన వివరించారు. మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడం లేదని విమర్శించారు.ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహి స్తున్న ధర్మపురిఎమ్మెల్యేఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయించడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని చాటు కోవాలని ఆయనసవాల్ చేశారు.అదేవిధంగా సారంగాపూర్ మండలం రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం అని విమర్శించారు.

# కేటీఆర్ రైతులకు క్షమాపణ చెప్పాలి

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 03 :** మల్కపేట రిజర్వాయర్ నుండి 9వ కెనాల్ ద్వారా నీటిని తేవడంలో విఫలమైన మాజీ మంత్రి కేటీఆర్ ఈ ప్రాంత ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉండి మలకపేట రిజర్వాయర్ 9వ ప్యాకేజీ పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు అధికారంలో ఉన్నప్పుడే ఈ పనిని పూర్తిచేస్తే రైతులకు ఇలాంటి దుస్థితి వచ్చేది కాదని అన్నారు మిడ్ మానేరు నుండి. 10లి 11 లి 12 లి ప్యాకేజీలను పూర్తి చేసి రంగనాయక కొండపోచమ్మ మల్లన్న సాగర్ ప్రాజెక్టులకు నీటిని నింపి సిరిసిల్ల నియోజకవర్గం లోని అప్పర్ మానేరుకు నీటితో ఎందుకు నింపలేకపోయావని అడిగారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ నీటిని తరలించకపోతుంటే చేతగాని కేటీఆర్ ఎందుకు ఊరుకున్నావని అన్నారు అందుకే ఈ ప్రాంతంలో మాజీ మంత్రి కేటీఆర్ తిరగాలంటే రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు 9వ ప్యాకేజీ కెనాల్ ను పిసిసి అధ్యక్షులు హోదాలో ఉన్న స్థాయిలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడే పరిశీలించడం జరిగిందని దీనిపైన ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందన్నారు అందుకే సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి నీటి విడుదలకు గత మూడు రోజులుగా ప్రయత్నం చేసి ఒప్పించడం జరిగింద న్నారు దీనిని ఆసరాగా చేసుకొని 48 గంటల్లో సాగునీరు విడుదల చేయాలని లేకుంటే భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఛాంబర్ దగ్గర ధర్నా చేస్తానని అబద్ధపు మాటలు చెప్పి ఈ ప్రజలను ఎంత కాలం మోసం చేస్తావని అన్నారు ఇప్పటికైనా నీతి నిజాయితీతో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పని చేయాలని ప్రజలు ఆశిస్తున్నట్లు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రైతుల పొలాలకు నీరంధించి పొలాలను కాపాడడం జరుగుతుందని రైతులకు హామీ ఇస్తున్నామని అన్నారు నీటి విడుదలలో సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతు న్నామని అన్నారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ కిసాన్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లు నారాయణరెడ్డి చెట్పల్లి బాలయ్య గణపతి నాయకులు చెన్ని బాబు గంట బుచ్చగౌడ్ బండారి బాల్ రెడ్డి మల్లారెడ్డి వడ్నాల దేవయ్య గుర్రం రాములు నవాజ్ గోపాల్ అనవేని రవి గూగుల్ శ్రీనివాసరెడ్డి. చెరుకు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 3 :** విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాముఅన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 6 నుండి 9 వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన శుభాకాంక్షలు కార్యక్రమానికి సోమవారం జిల్లా విద్యాధికారి కె.రాము హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జూనియర్లకు దారి చూపేలా, మార్గదర్శకంగా స్ఫూర్తితో రాబోయే పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. మీ మీ తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం బీర్పూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రంలో పరీక్ష ఏర్పాట్లకు, సౌకర్యాలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాల విద్యాధికారులు కిషోర్ కుమార్, నాగభూషణం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిహెచ్ పిఎస్ పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 3 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో డిహెచ్పిఎస్ దళిత హక్కుల పోరాట సమితి వాల్ పోస్టర్ ను సోమవారం సంఘ నాయకులు విడుదల చేశారు.ఈ సందర్బంగా డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ దళితులు నేటికీ ఆర్థిక స్వాతంత్రం సాధించలేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలు చేయాలని, ఎస్సీ సబ్ ప్లాన్ ను పటిష్టం చేయాలని, దళిత బంధు కొనసాగించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కోరారు ఎన్నికల్లో భాగంగా ఇచ్చినటువంటి వేములవాడలో జరుగు ఈ వర్క్ షాప్ దళితుల సమస్యలు పరిష్కరించుకునేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు మొనుగూరి హనుమంత్, జిల్లా సహాయ కార్యదర్శి రామిల్ల రాంబాబు, ఎండి ముక్కురం, శనిగర ప్రవీణ్, సిరికొండ చిన్న నరసయ్య, నాగరాజు, మాదాసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 3 :** మెట్ పల్లి పట్టణ డెకోరేషన్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఊరే రాజారాం, ఉపాధ్యక్షులుగా ఎస్ కె. సదక్, ప్రధాన కార్యదర్శి గుంటుక చిన్నయ్య, కార్యదర్శిగా బరాడి శ్రావణ్, కోశాధికారిగా కట్టెకోల మహేందర్, ప్రచార కార్యదర్శి ఎనుగందుల విజయ్. కార్యవర్గ సభ్యులుగా గుండవేని ప్రణయ్. ఎస్ కె.సలీం, ఎండి. జాకీర్, మణిదీప్, నరేష్, మధులు ఎన్నికయ్యారు. ఎన్ని కైన నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎవరైనా వేధింపులకు గురిచేస్తే 100 నెంబర్‌కు డయల్ చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వంద నెంబర్ కు డయల్ చేయాలని షీ టీం ఇన్చార్జ్ ఎస్సై లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ లావణ్య ఆధ్వర్యంలో గోదావరిఖని, అశోక్ నగర్ లోని జడ్పీఎస్ఎస్ ఉర్దూ మీడియం స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయి లకు ఎలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు హెడ్ మాస్టర్ భవాని మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-కాట్నపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి ముగ్గుపోసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... పేదలకు, బడుగు వర్గాల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని గత ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకోవడానికి అవసరమైన అన్ని హంగులను సిద్ధం చేసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. జాప్యం లేకుండా ఇళ్ళను నిర్మించుకోవాలని సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా చేపడుతున్నట్టు విజయరమణ రావు అన్నారు. కాంగ్రెస్ సర్కార్ లో పేద ప్రజల సొంతింటి కళ నెరవురుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, దానాయక్ దామోదర్ రావు,దుగ్యల సంతోష్ రావు,సతీష్ రావు,ఆనంద రావు, కాల్వల శ్రీనివాస్,బిరుదు కృష్ణ, అబ్బాయి గౌడ్,శేఖర్,మాతంగి లచ్చయ్య,సుల్తానాబాద్ మండలం యూత్ అధ్యక్షులు అజయ్, దాసరి రాజమల్లు, తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి,మల్లయ్య, శ్రీధర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని బట్టలు...
# బ్రాండెడ్ పేర్లతో మోసాలు...



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** నాణ్యతలేని బట్టలతో బ్రాండెడ్ పేరుతో దుకాణదారులు దోచుకుంటున్నారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వెలసిన షాపుల్లో జిగేల్ మని లైట్లు వెల్తుర్లో నాణ్యతలేని బట్టలను అమ్మడం జరుగుతుంది. ఇక పెళ్లిలు వచ్చాయి అంటే ఆయా బట్టల ధరలకు రెక్కలు వచ్చి ఆకాశాన్ని అంటుతాయి. పండుగ సీజన్లలో ఇదే సందుల ముందుగా నాణ్యతలేని ప్యాంట్లు షర్టు మరియు ఇతరత్రా చిన్న పిల్లల మరియు శారీల రేట్లు ఆకాశాన్ని అందడం కనిపిస్తాయి. కంపెనీ నుంచి వచ్చిన బట్టలకు ఇంత కంప్యూటర్ స్టిక్కర్ అంటించి దాని ప్రకారంగా దోపిడీని చేస్తున్నారు. పేరుకు మాత్రమే పెద్ద దుకాణాలు అందులో జరిగేటివన్నీ మోసాలే. పట్టణ ప్రాంతాల నుండి కేవలం మూడు నాలుగు వందల రూపాయలకు తెచ్చే పాయింట్లు దానిపై సుమారు 1500 రూపాయల వరకు స్టిక్కర్ వేసి నిలువు దోపిడీ చేస్తున్నారు. అలాగే కొన్నిచోట్ల బ్రాండెడ్ స్టిక్కర్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నారు.ఇటువంటి దుకాణాలపై జౌళిశాఖ అధికారులు నిఘ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

# ఆరుగురిపై అదనపు వరకట్నం కేసు నమోదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 03 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లో ఇద్దరు మహిళలను ఆరుగురు వ్యక్తులు అదనంగా వరకట్నం తేవాలని వేదించిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల లావణ్యను రెండు సంవత్సరాల క్రితం ముస్తాబాద్ మండలానికి చెందిన రాజుకి ఇచ్చి వివాహం జరిపించారు. అప్పటి లాంచనాల ప్రకారం నాలుగు లక్షల రూపాయల కట్నంతో పాటు బంగారం నగలు కట్న కానుకలు ఇచ్చి ఘనంగా వివాహం జరిపించారు. గత కొన్ని రోజులుగా అదనంగా లక్ష రూపాయలు తేవాలంటూ భర్త రాజు భర్త కనకవ్వలు మానసికంగా శారీరకంగా వేధింపులకు గురిచేసారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా మరో సంఘటనలో రాజన్నపేట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రేఖ అనే మహిళను కొత్త పెల్లికి చెందిన రమేష్ తో 16 సంవత్సరాల క్రితం ఐదు లక్షల రూపాయల నగదు 9 తులాల బంగారం అభరణాలు ఇచ్చి వివాహం జరిపించారు. ఆరు సంవత్సరాలుగా భర్త రమేష్, ఆడపడుచులు కిట్టవ్వ, శాంతవ్వ, నరసవ్వ లు అదనంగా 5 లక్షల రూపాయల కట్నం తేవాలంటూ శారీరకంగా మానసికంగా వేధింపులకు గురి చేయడంతో బాధితురాలు సోమవారం పోలీసుల ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గుల్లకోట
# ఉన్నత పాఠశాలో బంగారు తల్లి ప్రేరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 03 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట జడ్పీ హెచ్ ఎస్ లో బంగారు తల్లి ప్రేరణ కార్యక్ర మం మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ కొలగాని నరేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మా ట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు ఏ విధంగా ఉండా లో స్టడీ స్కిల్స్ గురించి వివరిస్తు ఉన్నత స్థానానికి ఏవిధంగా ఎద గాలి ఎలా చైతన్యం పొందాలి, భవిష్యత్తులో దేశానికి సేవచేయ దానికి ఎలా ముందుకు రావాలో మానవ నైతిక విలువలను పెంపొందించుకోవాలని విద్యార్థుల కు తెలిపారు.పరీక్షలపట్ల భయా న్ని వీడి ఆత్మవిశ్వాసంతో ఎదు ర్కోవాలని అవగాహన కల్పించా రు. మండల విద్యాధికారి, పాఠ శాల ప్రధానో పాధ్యాయులు రామచంద్రం మాట్లాడుతూ బంగారు తల్లి ఫౌండేషన్ మంచి ప్రోగ్రామ్ నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసుకుంటూ, ప్రస్తుత విద్యార్థు ల్లో ఏ విధంగా మార్పు తీసుకు రావాలో ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతర ఉత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రులు గంగుల, కొప్పుల



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి, 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శిఖరయంత్రం, శిలా విగ్రహ ప్రాణ ప్రతిష్ట,పెద్ద పట్నాలజాతర మహోత్సవంలో సోమవారం రాష్ట్రమాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగులకమ లాకర్,మాజీ మంత్రి కొప్పుల ఈ శ్వర్ లుపాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.వీరికి ఘనస్వాగ తంపలికినయాదవసంఘం,ఆలయ కార్య నిర్వాహకులు మాజీ మంత్రులను శాలువాలతో సన్మా నించారు.ఈకార్యక్రమంలోమాజీ వెల్గటూర్ మండల పరిషత్ అధ్యక్షులు గంగుల అశోక్ తో పాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గీత కార్మికున్ని ఆదుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** పెద్దపల్లి మండలం పెద్దకల్వలకు చెందిన గీత కార్మికుడు భూషణవేణ రాజయ్య తాటి చెట్టుపై నుండి తీవ్ర గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అతనిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు కోరుతున్నారు. గత నెల 25 నాడు తాడి చెట్టు ఎక్కుతుండగా జారి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన రాజయ్యను సోమవారం కుటుంబ సభ్యులు ఇంటికి తరలించారు. గీత వృత్తి చేయలేని స్థితిలో ఉండడంతో కుటుంబం పోషణ భారంగా మారిందని, ప్రభుత్వం దాతలు ఆదుకోవాలని రాజయ్య వేడుకున్నాడు.

# ఎస్సీ వర్గీకరణకు నేతకానీలకు ప్రత్యేక గ్రూప్ కేటాయించాలి

**-కలెక్టరేట్ వద్ద శాంతియుత దీక్ష**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** నేతకాని కులస్తులకు ఎస్సీ వర్గీకరణలో ప్రత్యేక గ్రూప్ కేటాయించాలని నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి కలక్టరేట్ వద్ద సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగా శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం శాంతియుత ఆందోళన చేపట్టారు . అనంతర జిల్లా కలెక్టర్ కు



వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కామెర ప్రకాష్ మాట్లాడుతూ నేతకాని కార్పోరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత నేతకానీలకు ఏజెన్సీ హక్కులు కల్పించాలని, ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధనకు శాంతియుత పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. నేతకాని సమస్యల పరిష్కారానికి తమ సామాజికవర్గానికి చెందిన వారంతా కలిసికట్టుగా ఉద్యమంలో భాగ స్వాములు కావాలని ప్రకాష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహార్ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు గోలే లక్ష్మణ్, కుమ్మరి మల్లేష్, మాదాసు సుధాకర్, అక్కపెల్లి లక్ష్మయ్య, దూట లింగయ్య, అక్కపెల్లి చిన్న లక్ష్మయ్య, దుర్గం కొమురయ్య, అక్కపెల్లి ఓదెలు, అక్క పెల్లి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గీటురాయి వారపత్రిక రమజాన్

# ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** రమజాన్ ఉపవాసాల పరమార్ధమేమిటి? సహెరీ, ఇఫ్తార్ శుభాల సంగతులు, రమజాన్ మనలో ఎలాంటి మార్పు కోరుతుంది తదితర విశేషాల సమాహారంతో గీటురాయి వారపత్రిక ముద్రించిన రమజాన్ ప్రత్యక సంచికను రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతు రమజాన్ పండగ మతసామరస్యానికి సోదర భావానికి ప్రతికని ఈ పండగను ముస్లింలందరూ జాతియా పండుగలా ముస్లిమేతరులతో కలిసి జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడు మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్, రాష్ట్ర



మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, నాగరిక వికాస్ కేంద్రం మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్ రమజాన్ ప్రత్యక సంచిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు అనంతరం సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ రమజాన్ ఉపవాసాలు మనిషిలో ఎలాంటి మార్పు తీసుకొస్తాయో ఇందులోని వ్యాసాలు చక్కటి స్ఫూర్తినింపుతాయని ఆయన అన్నారు. ఇస్లామ్ పట్ల అపోహలు, అపార్ధాలను తొలగించి నాలుగు దశాబ్దాలుగా గీటురాయి పత్రిక భిన్న వర్గాలకు వారధిగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఈ పత్రికను ప్రజల్లోకి తీసుకెళ్లి రమజాన్ విశిష్టత గురించి తెలియజేయాలని ఆయన చెప్పారు. పవిత్ర రమజాన్ నెల విశిష్టతపై రచయితలు చేసిన విశ్లేషణలు చక్కని అవగాహన కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు , ఫయాజ్,ఇంతియాజ్, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఎజాజ్ అహ్మద్ ,యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, తదతరులు పాల్గున్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చొరవ చూపాలి

**-జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి**
**-అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు**
**-డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** తెలంగాణ సచివాలయంలో ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబును డీసీసీ ప్రధానకార్యదర్శి సూర సమ్మయ్య సోమవారం కలిశారు. ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పిల్లలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చొరవచూపాలని మంత్రికి సోమవారం విజ్ఞప్తి తెలిపారు.




భవిష్యత్తులో మరిన్ని కోర్సులపై శిక్షణ ఇచ్చి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలను చూపాలని కోరారు. అలాగే పాలకుర్తి మండలంలో పదవ తరగతి విద్యార్థులు ప్రతి సంవత్సరం దూర ప్రాంతలైన గోదావరిఖని, పెద్దపల్లి, కరీంనగర్ లకి ఉన్నత పై చదువుల కోసం వెళ్తున్నారని విద్యార్థులు ఇబ్బంది లు ఎదుర్కోకుండా పాలకుర్తి మండలం లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. రాజీవ్ రహదారి బసంత్ నగర్ వరకు రోడ్ వెడల్పుతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి అని కోరారు. జీడీ నగర్ లో మినీ ఫంక్షన్ హాల్ తో పాటు మహిళ సమైక్య కమ్యూనిటీ బిల్డింగ్ ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని పలు అభివృద్ధి పనులకు సహకరించాలని అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను మంత్రి శ్రీధర్ బాబుకు అందించారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ మంత్రులు



**చురకలు విలేకరి, వెల్గటూర్, మార్చి 3 :** వెల్గటూర్ మండలంలోని పైడిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లిఖార్జున స్వామి శికర యంత్రం, శిలా విగ్రహ ప్రాణ ప్రతిష్ట పెద్ద పట్నాల జాతర మహోత్సవానికి మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో మాజీ మంత్రులను శాలువాలతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లురి రాంచెందర్ గౌడ్,సింహాచలం జగన్,మాజీ జడ్పీటీసీ గంగుల పద్మ అశోక్,మాజీ సర్పంచ్ గంగుల నగేష్,పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మూగల సత్యం,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు క్రీడా పోటీలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో మహిళలకు సోమవారం మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రొంపికుంట పాఠశాలలో క్రీడలను అంగన్వాడి టీచర్ శారద ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించారు. ఇందులో కబడ్డీ, మామిడి తోరణాలు, రన్నింగ్, మ్యూజికల్ చైర్, సూది పరుగు, వంటి క్రీడలను నిర్వహించడం జరిగింది. విజేతలకు ఈనెల 7న రొంపిగుంట గ్రామంలో వివిధ శాఖల అధికారులు అంగన్వాడి జిల్లా పిడి వేణుగోపాల్, తహసిల్దార్ వాసంతి, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్, ఎస్సైలు కొట్టే ప్రసాద్, మరియు రవళి, ఎంపీడీవో గంగాల లలిత లా చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని శారద తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ కట్టేవారికి 25% రాయితీ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఎల్ ఆర్ ఎస్ కట్టేవారికి 25% ప్రభుత్వం రాయితీ కల్పించిందని మండల ఎంపీ ఓ కాటం భాస్కర్ తెలిపారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ కార్యదర్శి మరియు ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ కట్టుకునే వారికి ప్రభుత్వం 25% రాయితీ కల్పించిందని అట్టి అవకాశాన్ని ఎల్ ఆర్ ఎస్ కట్టేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా ఎల్ఆర్ఎస్ వారికీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఎల్ఆర్ఎస్ రుసుమును మీ సేవ ఆన్లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ కార్యదర్శి కాను గంటి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఋగ్వేద స్వాహాకార యజ్ఞం

-ఆమ్నాయవర్ధిని మిత్రబృందం వారిచే నిర్వహణ
-మూడో తేదీ నుండి 9వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు
-లోక కళ్యాణార్థం నిర్వహించే మహా కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర - సిద్దేశ్వర స్వామి దేవాలయం లో ఈ నెల 3 నుండి 9 వ తేది వరకు సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 3వ తేదీ పాల్గున శుద్ధ చతుర్థి నుండి 9వ తేదీ పాల్గొన శుద్ధ దశమి వరకు ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని శ్రీ ఆమ్నాయ వర్ధిని సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడో తేదీ ఉదయం 8 గంటల నుండి ఒంటి గంట వరకు స్వస్తి వాచనము, గురు వందనము, గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహావాచనము నాంది ముఖము, మాతృకా పూజనము కల్పస్థాపనము, పంచగవ్య మేలనము, ఋత్విక్ వరణము, ప్రధాన దేవతా కల్పస్థాపనము, శ్రీ గాయత్రి మాత జపము ప్రారంభము, కుండ సంస్కార అగ్ని ప్రతిష్ట, సంపూర్ణ ఋగ్వేద పారాయణ స్వాహాకారము అత్యంత వైభవంగా నిర్వహించబడినది. అలాగే సాయంత్రం ఐదు గంటల నుండి సుహాసినులచే స్తోత్ర పారాయణం, ప్రదోష పూజ, బ్రహ్మశ్రీ వేదమూర్తులు గోసాం శివప్రసాద్ శాస్త్రి గారిచే చెప్పబడిన ఆధ్యాత్మిక కార్యక్రమము భక్తులను మంత్రముగ్ధులను చేసింది. శ్రీ గప్రవచనము, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అన్నదాన వితరణము నిర్వహించ బడునని బ్రహ్మశ్రీ వేదమూర్తులు చింతలపల్లి ఉమా శంకర్ గణాపాఠి వారి బృందము, బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఒజ్జల గణేశావధాని ఆమ్నాయవర్ధిని మిత్రబృందము వారు తెలిపారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు

-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
-రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
-ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు
యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్
హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 03 :** చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు, సంక్షేమ హాస్టళ్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రణ, పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆయా శాఖ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు.ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు.సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు.

**విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జిల్లాలోని 43 రెసిడెన్సి హాస్టల్లోని విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ అలాగే ఇతర శాఖల జిల్లా అధికారులతో కమిటీ వేసి నిత్యం తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ అలాగే ఇతర విద్యాలయాలను నిత్యం ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రెసిడెన్షియల్ హాస్టల్లో ఎలాంటి ఇబ్బంది లేవని స్పష్టం చేశారు. విద్యుత్ కోతలు లేవని, నీటి సరఫరా లో ఇబ్బందులు లేవని వివరించారు. జిల్లాలో గతేడాది రబీ సీజన్లో 1,74,000 ఎకరాల్లో పంటలు సాగు చేశారని, ఈ ఏడాది రబీ సీజన్లో 1,79,000 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు.వీడియో కాన్ఫరెన్స్ తో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి, సెస్ అధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన కేకే మహేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 03 :** ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ద్వితీయ కుమారుడు మహేష్ రెడ్డి ,మాన్వీక రెడ్డి నూతన వదు వరులను సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి సోమవారం ఆశీర్వదించారు.కలకాలం సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని నూతన వధూవరులను మహేందర్ రెడ్డి ఆశీర్వదించారు.

## భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి దేవతామూర్తులను ఊరేగింపు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 03 :** వీణవంక మండల బేతిగల్ గ్రామంలో సోమవరం రోజున భూలక్ష్మి మహాలక్ష్మి (నబిశిలా) బొడ్రాయి, పోచమ్మ తల్లి విగ్రహాలు ప్రతిష్టాపన కొరకై శోభాయాత్ర ప్రారంభం కాగ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఆడబిడ్డలు మంగళహారతిలతో.. రాగి బిందాలతో విగ్రహాలకు నీళ్లు అరగించారు.అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి అర్చకులు నరసింహచర్యులు ఆధ్వర్యంలో విష్ణుసహస్రనమ పరాయణం గణపతి పూజ పుణ్యా హవచనం రక్షబంధం పంచగవ్య ప్రాసన, మృత్సంగ్రహనాము అంకురార్పణ అంకురార్పణ హావనం విగ్రహాలకు మృత్తిక స్నపనం పూజ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరు పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు.

## సిరిసిల్ల ఎంఎల్యే కేటీఆర్‌ను కలిసిన జర్నలిస్టులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 03 :** ఎల్లారెడ్డిపేట మండల ప్రెస్ క్లబ్ నూతనంగా ఏర్పాటు కాగా జర్నలిస్టులు గౌరీ శంకర్, శ్యామంతుల అనిల్, కులేరి కిషోర్, షరీఫ్, రవికాంత్, రమేష్ కలిసి మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

# హలీం రుచికి సలాం

- 1956లో ప్రారంభమైన ప్రస్థానం
- తొలిదశలో పోస్టు కార్డులతో ప్రచారం
- నేడు గల్లీ నుంచి రెస్టారెంట్ల వరకు విక్రయాలు
- నగరంలో రంజాన్ రుచుల సందడి
- 20 సెంటర్లలో నిత్యం 5 క్వింటాళ్ల తయారీ










**(కరీంనగర్, చురకలు ప్రతినిధి) :** హలీం.. రంజాన్ మాసం లో లభించే అరుదైన వంటకం. ముస్లింల సంప్ర అన్ని మతాలవారు ఇష్టంగా తినడంతో ప్రాచుర్యం పొందింది. కులమతాలకు అతీతంగా ప్రజలం దరూ ఇష్టపడే హలీంకు ఒకప్పుడు హైదరాబాద్ కేంద్రంగా ఉండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉమ్మడి కరీంనగర్ నగరం తో పాటు ఉమ్మడి జిల్లాలోని సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లా కేంద్రాల్లోనూ హైదరాబాద్ రుచిని మైమరిపించేలా హలీం కేంద్రాలు వెలుస్తున్నాయి.

**ఇలా తయారు చేస్తారు..**


గోధుమ రవ్వ, నెయ్యి, మటన్ (బోన్లెస్), పుట్నాల పప్పు (తినే శెనగ పప్పు), గరం మసాలా, ఉల్లిపాయలు, కొత్తిమీర, పుదీనాతో తయారు చేస్తారు. లేత పొట్టేలు మాంసం అయితే రుచి బాగా ఉంటుంది. మాంసాన్ని పెద్ద మందపాటి పాత్రలో 5 గంటల పాటు ఉడికిస్తారు. గోధుమ రవ్వ, పుట్నాల పొడి, గరం మసాల వేసి బాగా కలిపి మరో 4 గంటల పాటు సన్నటి సెగపై (అడుగు అంటకుండా) ఉడికిస్తారు. బాగా మెత్తగా ఉడికిన తర్వాత ఈ మిశ్రమానికి నెయ్యి కలిపి మెత్తగా కలిసిపోయే వరకూ పొడవైన కర్రలతో రుబ్బుతారు.

ఇరాన్ కు చెందిన హుస్సేన్ జాబిత్ 1947లో హైద రాబాద్లోని మదీనా సర్కిల్లో హెూటల్ ప్రారంభిం చి హలీం విక్రయాలు ప్రారంభించాడు. తర్వాత కాలంలో 1956లో రంజాన్ మాసం ప్రారంభమైన తొలిరోజు హలీం పేరుతో కొత్త వంటకాన్ని తయారు చేసి 25 పైసలకు ఒక పాత్రలో ఇవ్వడంతో దీని ప్రస్థానం ప్రారంభమైంది. తొలిరోజుల్లో అంత గా ఆదరణ లభించకపోవడంతో బిర్యానీకి హలీం ఫ్రీ అని ప్రకటించారు. తర్వాత సంవత్సరం హలీం విశిష్టతను తెలియజేస్తు పోస్టుకార్డులతో ప్రచారం నిర్వహించారు. టెలిఫోన్ డైరెక్టరీ ఆధారంగా అందు లో ఉన్న అడ్రస్లకు పోస్టుకార్డులు రాశారు. దీంతో కొంత మేర విక్రయాలు పెరిగాయి. 1956-1960 వరకు పోస్టుకార్డులు, పత్రిక ప్రకటనలు, పోస్టర్లు తదితర మార్గాల్లో హుస్సేన్ ప్రచారం నిర్వహించగా ఆయన ప్రయత్నం ఫలించింది. 1961 నుంచి హలీంకు డిమాండ్ పెరిగింది. అప్పటి నుంచి 1998 వరకు మదీనా హెూటల్లో హలీం విక్రయాలు జరిగాయి. అదే సంవత్సరం హుస్సేన్ మరణిం చాడు.

**కరీంనగర్ సిటీలో 5క్వింటాళ్ల హలీం**

కరీంనగర్ నగరవ్యాప్తంగా 20 హలీం సెంటర్లు ఉన్నాయి. వాటిలో రోజూ 5 క్వింటాళ్ల హలీం తయారు చేస్తుండగా విక్రయాలతో రోజూ రూ.22లక్షల నుంచి రూ.25 లక్షల వరకు బిజినెస్ జరుగు తోంది. హలీం అమ్మకాలకు తోడు ఇతర ప్రత్యేక వంటకాల ద్వారా మరో రూ.5 లక్షల వ్యాపారం జరుగుతోంది. హలీం తయారీకి 3 క్వింటాళ్ల మేక మాసం ఉపయోగిస్తుండగా హరీస్ తయారీ కోసం క్వింటాల్ కోడి మాంసం అవసరం అవుతుంది. రోజూ ఒక్కో హలీం సెంటర్ లో 15 నుంచి 50కిలోల హలీం, 5 నుంచి 20 కిలోల వరకు హరీసు తయారు చేస్తారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్యంగా 20 హలీం సెంటర్లు ఉండాగా వాటిలో







అధిక భాగం గోదావరిఖనిలో ఉన్నాయి. రోజూ రెండు క్వింటాళ్ల హరీస్ విక్రయాలు జరుగుతుండగా, 500 కిలోల హలీం అమ్మకాలు సాగుతాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సిరిసిల్లలో రెండు, వేములవాడలో రెండు హలీం కేంద్రాలున్నాయి. నాలుగు కేంద్రాల్లో మొత్తం 60 కిలోల హరీస్, 20కిలోల హలీం అమ్మ కాలు జరుగుతాయి. ఇక జగిత్యాల జిల్లా పరిధిలో మొత్తం 20 హలీం సెంటర్లు ఉండగా అత్యధికంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోనే ఉన్నాయి. ఈ సెంటర్ల లో మొత్తం 10 క్వింటాళ్ల హరీస్ అమ్మకాలు జరుగుతాయి.

**20 ఏళ్లుగా అమ్మకాలు..**

గత 20 సంవత్సరాలుగా మహేక్ క్యాటరింగ్ సెంటర్ ద్వారా హలీమ్, హరీష్, బిర్యానీ, అరేబియన్ వంటకాలను కరీంనగర్ నగర వాసులకు రుచి చూపిస్తు న్నాం.హలీం తయారీలో ఇరానీ పద్దతులు పాటిస్తునే కరీంనగర్ నగరవాసుల ఆహార అలవాట్లకు అనుగు ణంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, స్వచ్ఛమైన మసాలా దినుసులు ఉపయోగించి తయారు చేయడం ఆయన ప్రత్యేకత -

**బాబా పటేల్, మహేక్ క్యాటరింగ్..కింగ్స్ హాలీం సెంటర్, ఐబీ రోడ్ హెూటల్ మానేరు ఎదురుగా కరీంనగర్**

**ప్రేమాభిమానాలు ముఖ్యం..**

ఉపవాస దీక్షల వల్ల ఆకలి బాధ తెలిసి పేద వాడికి కూడా సాయం చేయాలనే ఉద్దేశం కలుగుతుంది. పండుగా రోజు మతాలతో సం బంధం లేకుండా స్నేహితులను ఇంటికి ఆహ్వానిస్తాం. హలీంతోపాటు తీపితో కూడిన పాయసం తినిపిస్తాం. అందరి మనసుల్ని తీపి చేస్తూ అందరూ ప్రేమాభిమానాలతో జీవిం చాలని కోరుకుంటాం.




-మహమ్మద్ వజీరుద్దీన్ మిస్కీన్, షా సాహబ్ మొహాల్ల కరీంనగర్ వాయిస్